# అజ్ఞానేనావృతం జ్ఞానం

## 1

సుందరరామయ్య పిల్లల్ని యెంట్రెన్సు పరీక్షలకు పంపుతాడు, యోగాథెరపీ ప్రాక్టీస్ చేస్తు ఆనందిస్తు వుంటాడు. డబ్బు వూడి పడిందా లేదా అని గమనించడు, రోగం కుదిరిందా లేదా అని చూస్తాడు, పని లేనప్పుడు యింగ్లీష్ క్లాసికల్ నావెల్స్ చదువుతాడు, ఇవాళ కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో చదువుతున్నాడు, మధ్యాన్నం నిద్ర తీయటమైంది, మనసూ మెదడూ నిర్మలంగా వున్నాయి, ఫెరయా అనే మత గురువు జైల్లో మగ్గుతున్నాడు, తోటి ఖైదీ డాంటీ యువకుడు, తన నెందుకు ఆజన్మాంత ఖైదు చేశారో తెలియదు అని విచారించాడు, ఫెరయా డాంటీ యెలా అరెస్టయిందీ వివరాలడుగుతున్నాడు, క్రూరజంతువులైన చతుష్పాత్తులకంటె ద్విపాత్తులైన మనుషులే ప్రమాదకరమని చెపుతున్నాడు.

కాలింగ్ బెల్ వినిపించి లేచాడు సుందరరామయ్య. పుస్తకం షెల్ఫులో వుంచి వెళ్ళి తలుపుతీశాడు, యెదురుగా తన పేషంటు అంబాయమ్మ నిలబడి వున్నది, చేతులో యేదో పొట్లం.

లోపలికి రండి, కాళ్ళ నెప్పలూ, తుంటి నెప్పలూ యెలా వున్నాయి, తగ్గినట్లున్నాయే, కాలు వంకరగా లేదు పాదాలకు నీరు లేదు, ఈడుస్తు నడవటం లేదు, తగ్గివట్టున్నదే ఆ సోఫాలో కూచోండి, ఆరింటికే యోగా క్లాసు, నాలుగున్నరే అయింది అని తానూ ఒక సోఫాలో కూచున్నాడు.

అంబాయమ్మ తన చేతులో పొట్లం యెదురుగా వున్న బల్ల మీదుంచింది, సోఫా మెత్తగా వున్నాది, దానినిండా పరిచోయింది కూచుంటే.

మీ దయవల్ల కాళ్ళబాధ తగ్గింది రామయ్యగారూ, మానసిక బాధ గూడా యోగా థెరపీవల్ల కుదర్చగలరా అని అడుగుదామని వచ్చాను, మా ఆయన వూళ్ళో లేరు, పొలం మీది ఫలసాయం చూడాలని స్వగ్రామం వెళ్ళారు, నేను ఆరింటికే రావచ్చు, కాని అప్పుడు చాలామంది వుంటే స్వంత ఘోష చెప్పుకోటానికి వీలుండదు, ఇటువంటివి అందరెదుటా చెప్పుకోతగ్గవి కావు, మీ భార్య రామాయమ్మ వినటం గూడా నాక్షిష్టం లేదు, నన్నే అంటుంది ఆమె గూడా పుట్టింటి కెళ్ళింది, వాళ్ళ చెల్లికి సుస్తీగా వున్నదని విని వెళ్ళిందని విన్నాను, నేనివాళ ఫలహారం పెందరాళే చేసుకున్నా, పొద్దూకితే చూపు సరిగా ఆనదు, మీరూ రాత్రికి యేమీ తీసుకోరన్నది రామాయమ్మ, మజ్జిగ తాగుతారన్నది, అందుకని రెండు గారెలూ, రెండు ఆవడలూ, మినపసున్ని వుండలు రెండు పొట్లాలు కట్టి తెచ్చాను, రాత్రికి ఆరగించండి, పమిట నిండా కప్పుకుంటూ అన్నది.

అలాగే మానసికవ్యాధిని ఆధి అంటారు, అది కొంత అజ్ఞానం వల్ల వస్తుంది, కొంత ఆవేశం వల్ల, కొంత అహంవల్ల కొంత అత్యాశ వల్ల వస్తుంది, 'అజ్ఞానేనావృతం జ్ఞానం అన్నారు, అసలు వ్యథ దేనికి కలిగిందో తెలుసుకుంటాము, యోగము పెద్ద బాధాకరం గాదు, బయటిగాలినీ, లోపలి గాలినీ కలవనీయకుండా కొద్దిసేపు ఆరికట్టి, అంతరాత్మతో

మనసు కలిపివేయటమే, అదేమంత కష్టం? చెప్పండి, కాష్మీర్ శాలువా తెచ్చుకుని నిండా కప్పుకుని వింటున్నట్టు కూచున్నాడు.

నా మనుమలూ, మనుమరాళ్ళూ బొత్తిగా ఆచారం పాటించటం లేదు, దైవభక్తీ తక్కువే, పెద్దలందు గౌరవమూ తక్కువే, వీళ్ళ భవిష్యత్తేమిటో, వీళ్ళేమైపోతారోనని నాకు వ్యధ కలుగుతుంది, నన్ను గౌరవించటం లేదని గాదు వ్యధ, చదువుమీద శ్రద్ధా లేదు, ట్యూటర్ని గేలి చేసి యెదిరిస్తున్నారు, చదువులూ అంతంత మాత్రమే అని దిగులుగా చూసి కళ్ళు వత్తుకున్నది అంబాయమ్మ.

మా గృహకల్లోలాలు మీరు వినే వున్నారు, ఒక వూరి వాళ్ళమేగా అని ప్రశ్నార్థకంగా చూసింది.

అసలు విషయం యెత్తటానికి సందేహిస్తున్నది అని గ్రహించాడు, వినే వున్నాను, తెలుసు అన్నట్టు తలూపాడు.

మహాపట్నంలో వున్నాడు మా రెండోవాడు, అదేం వుద్యోగాలో క్షణం తీరికలేదు వాడికి అని ఆగింది.

చూస్తున్నాడు సుందరరామయ్య.

మా కాలంలో కోడలే అత్తింటికి వచ్చేది, అత్తకు వెరిచేది, కాలం మారింది, అత్తే కోడలు గడపలోకి వెళ్ళాల్సి వస్తున్నది అని మళ్ళా గుటకలేసింది.

దోవలోకి వస్తున్నదని చూశాడు.

వాడిపిల్లలు, బుద్ధిగా చదువుతూ పెద్దచదువుల్లోకివెళ్ళారు అదంతా కోడలి సమర్థతేనని అర్థమై, దాన్ని వచ్చి యిక్కడ

నా దగ్గరుండమంటె రాదు. మావాడు దాని మెడలు వంచి వంపినా చెవ్వుల్లో కాళ్లుపెట్టుకు వస్తుంది. చెప్పేది చెవినవేసుకోదు. యిదినీయిల్లు వీళ్లు నీపిల్లలు, నీకు వెరుస్తారు, నువ్విక్కడుండు వీళ్లునాకలివి కావటం లేదు వాళ్ళమ్మనసలే లెక్కచేయరు. అని మొత్తుకుంటె నవ్వి వెళ్లిపోతుంది. దాన్ని ఆపలేకపోతున్నా. అని మొహాన చెమటలు పడితే కొంగుతో తుడుచుకున్నది.

నిశ్చలంగాచూస్తూ శ్రద్ధగావింటున్న సుందరరామయ్యకి నవ్వువచ్చింది. కానిపైకిరానీయలేదు. వోదార్పుగా అన్నాడు

సత్యం కటువుగా వుంటుందమ్మగారూ. మిమ్మల్ని నొప్పిస్తున్నానేమో, మొదటివిషయం నేటిచదువులలా చేస్తున్నాయి బిడ్డలు దూరమౌతారు. కోడలిగడపలోకి వెళ్ళాల్సివస్తుంది. అని మెల్లిగా చెప్తున్నాడు చాలాఅజ్ఞానం పేరుకున్నదే యీామెకీ! అహమూ తక్కువమోతాదులో లేదు. అనుకున్నాడు.

మీరు అంతరాత్మతో మాట్లాడటం, భగవంతునితో మాట్లాడటం సాధనచేయాలి. అదే యోగాథెరఫీ. మీరు మీరెండో వాడున్న మహాపట్నం వెళ్ళివచ్చారు. అక్కడిపైభవ మంతా చెబుతూ, ఆరెండోకొడుకూ కోడలూ యెంత అదరం గౌరవం చూపారోచెప్పారు, మరిచారెమో నాకుమరుపురాలేదు, జీసస్‌యేమన్నాడూ? నిన్ను యితరులు యెట్లుచూడవలెనని ఆశింతువో, నీవువారినట్లు చూడవలెను ఆపట్నంనించి వచ్చినప్పుడు ఆకోడలేమనుకున్నదంటే, యీాఅత్తగారువచ్చినప్పుడు నేను గౌరవంగా చూశామ గదా, నాకూ అలాగే ఆదరమూ గౌరవమూ

లభిస్తాయి, అనుస్నది కానిమీరుదానికి విరుద్ధంగా, రాత్రి రైలు లో దిగివచ్చినమ్మాయికి, పొద్దున్నే పని తగిలించారు, అత్తిల్లు గదా అని పని అందుకున్నది, నిలబడి చేతులు తిప్పుతూ యిటూ అటూ పరుగెత్తించారు. తృప్తి కలగలేదు.

ఇదినాయిల్లు నేను అత్తగారిని నాకు పొలమూ యిల్లు ఉన్నాయి ఈకోడలు కేమీ లెవు అనుకుంటూ నవ్వుకుంటూ. అఫీసరుభార్యా చేత పని చేయిస్తున్నానని గుర్తురాక. వంటి మీద నగలూ, విలువైన చీరా రవికా లేవని చూసి. కొడుకు నాపక్షమే, స్థానబలిమి వున్నాదని, యెగతాళిగా మాట్లాడుతూ నొప్పికలిగించారు కోడలికి అధికారం, గౌరవం, ఆదరం లభిల చవని త్వరగానే అర్థమైందా కోడలికి యెవరినీ హాస్యానికి గూడాయేమీ అననీయకుండా జాగ్రత్తపడ్డాడు మీరేండోవాడు. వడ్డించేవాడు మీనాడేనని మరింతధైర్యం. మీఅండదండన మీచేపెంచబడిన వారుస రేసరి చుట్టపుచూపుగావచ్చిన వారిని నొవ్వనాడి, యింట్లో పని చేస్తున్నామె మనిషికాదేమో యంత్రి మేమో అని తలచినట్లు ప్రవర్తించారు పిన్నతండ్రిబిడ్డలను నొవ్వనాడి, వారికిపున్న వయసు కాక మరి కొన్ని యేళ్లుకలిపి నీకు పదెళ్లా, యెవడునమ్ముతాడు కనీసంపదిహేనన్నా వుం టాయి. సైకిల్ రాదూ? సిగరెట్ తగలేయటం రాదూ? అవేం దుస్తులూ మీఅమ్మకుట్టిందా? రెడీమేడ్వి కొనుక్కొరా. మీరు ఆఫీసరు పిల్లలుగాదూ. పీనాసుల్లావున్నారే మిమ్మల్ని చూస్తే కుక్కపిల్లలు అనుకుంటారు అదేంజుట్టూ? హిప్పి ల లా గా క్రికెట్ అంటే యేమిటీ? తెలియదూ? పోనీ ఫ్రాక్షన్స్ అంటే యేమిటీ? తెలుగు మీడియమా? ఫ్రాక్షన్స్ అంటేభిన్నాలు

యేం చదువుతున్నారూ? హైయ్యరెడ్యుకేషన్ అయిపోలా తప్పుతున్నారా? మేం ఫైనల్, వాళ్ళిసెకాం;అలావున్నది సంభాషణ పెద్దవాళ్లెవరూ మందలించ లేదు అంటే వారింటికెళ్లినా మీదే అధికృత, మీయింటికొచ్చినా మీదే అధికృత, అనితేలాలి వామనావతారంలో హరి చాలాతెలివిగా, చమత్కారంగా బలి గొప్పతనాన్న బలికి ముందున్న వారి తాత ముత్తాతలనూ, ఆకాశానికెత్తిపొగడుతూ, తాను అధికుడను గానని పొట్టి వాని లాగా కనిపించాడు కొండయుద్ధమందు కొంచెమై వుండదా అనుకున్నాడ అని ఉపన్యసించాడు సుందరరామయ్య.

చేదు మందు నాకమన్నట్టు చూసింది అంబాయమ్మ కళ్లార్పింది. లేచినిలబడింది యోగానేర్చుకునే వారొస్తున్నారు.

ఈశ్వరచంద్ర విద్యాసాగర్ విందుకెళ్ళి, విలువగల తన దుస్తులకు తిండిపెట్టటం చూసి, పక్కాయన నవ్వుతూ

అదేంపనీ యెందుకలాచేస్తున్నారూ? అనడిగాడుట,

ఈగుడ్డలు చూసే లోపలికి రానిచ్చాడు నౌకరు కనక యీ భోజనం యీగుడ్డలకేగా ఈశ్వరచంద్రునికిగాదు అని నవ్వాడట అలాగే మీరూ పైన ధగధగలులేవని గమనిస్తున్నారు మర్యాదలుచ్చి మర్యాదపుచ్చుకో వాలి అదీ యోగాభ్యాసం అని సుందరయ్యలేచాడు.

ఆచారంగా చూసి, తలొంచుకు వెళ్ళిపోయింది అంబాయమ్మ

యోగాక్లాస్ మొదలైంది. కొంతమంది ఆసనాలువేశారు. కొంతమంది ప్రాణాయామం పట్టారు కొంతమంది యేకాగ్రత

సాధవచేశారు, ఒకతను శవాసనం వేశాడు మరొకడు శీర్షాసనం వేశాడు ఇంకోడు పద్మాసనం వేసి ముక్కుమూసి భృకుటి మధ్యదృష్టినిలిపి వదినిమిలున్నాడు ఇంకోడు పొట్టలోనికండ రాలు రదిలించూపుతూ యెదురుగా వున్న వారినినవ్విస్తు న్నాడు.

ఒకామె మౌనంగా పాపుగంటవున్నది అలాయెనిమిది న్నర అయింది. యోగాక్లాస్ ముగిసింది. అందరూవెళ్ళారు కానీ ఐకయోగం నెరుస్తున్న మధ్యవయస్కుడు వుండి పోయాడు. మొహానయెదో అదుర్దా దిగులూ వ్యక్త మౌ తున్నాయి.

అజ్ఞానేనావృతం జ్ఞానంతేన మహ్యేన్తిజన్తనకి అను కున్నాడు సుందరరామయ్యే మనిషిని ద్విపాక్తు అంటారు. అంటే రెండుకాళ్ళ జంతువు ఈద్విపాత్తును యేదో అజ్ఞానల ఆవరించిందే అనుకున్నాడు కాని నవ్వలేదు నిలబడివున్నాడు. అంతావెళ్ళిపోయారని గమనించి, యేమిటి: అన్నట్టు కను బొమలెగరేసి అడిగాడు ద్విపాత్తును నవలలోని మతగురువు రయామాటలు గుర్తువచ్చాయి టు లెగ్ ట్ టైగర్ ప్రమాద కరమని పులిచతుష్పాత్తే కొంత మెరుగనీ చెప్తున్నాడు.

యేంచేసైే యీవరి తగ్గుతుందోనని చూస్తున్నాను గురువుగారూ! నాకొడుకుల్లో ఒక్కడికీ హైయ్యర్‌స్టడీస్‌లో సీట్లు రాలేదు రావటంలేదు నాబంధువొకడుగ్కోడు బావమరిది అవు తాడు వాటిపిల్లలకు ఆడామగా అనేతేడా లేకుండా అందరికీ, పెద్దచదువు అబ్బటమేగాక రిసెర్ప్ చేసుకునేందుకు స్కాలషిప్

గూడా అందాయి, అందులో రహస్యమేమిటో తెలుసుకుందామని అబ్బావమరిదిని చూడ వెళ్లాను సంప్రదిస్తే మళ్లా అదే చదివిస్తే ఫస్టు క్లాసొచ్చి పై చదువులో సీటు రావచ్చు అన్నాడు ముక్తసరిగా, పోనీ అదీ చూద్దామని ట్రై చేస్తే యేమీ ఫలించలేదు, మరోసారి అడిగితే కోచింగ్ సెంటర్‌కి పంపమన్నాడు. దానివల్లా పెద్ద లాభం కనపడలేదు. ఒక్కొక్క కొడుకునీ వుద్యోగంలోకి పెట్టటానికి ధరావతన్నా కట్టాలి, చెయ్యన్నా తడి చేయాల్సి వచ్చింది గురూ. ఇంకా వస్తున్నది, విధిలేక మళ్ళా బావమరిదిని చూడటానికి వెళ్తే రెండు గంటలు కూచుని కాలం వ్యయం చేసినా వాడు నోరు విప్పలేదు. ఇంకా నలుగురు కొడుకుల్ని చదివించాలి, కూతురు పెళ్ళి చేయాలి, యేది దారి? వాడు నిజమెందుకు చెప్పడు, యెందుకు దారి చూపడో తెలియదు, సమర్థుడే సుమండీ అన్నాడు విసుగ్గా.

ఆ బావమరిది పేరూ, విలాసం వుద్యోగం చెప్పండి, యోగదృష్టితో తెలుసుకోగలనేమో చూస్తా, నాకాయనెవరో తెలియదు, పోనీ యింకొకర్ని పట్టుకోకపోయారూ? అన్నాడు గురువు, ఓదార్పుగానే అన్నాడు.

ఇంకోడెందుకూ? వీడు పరపతి గలవాడే, డబ్బూ డిమాండ్ చేయడు అని పేరు పొందాడు, అలా అంటూ జేబులోని పెన్నూ కాగితం ముక్కా తీసి, అన్నీ రాసి అందించాడు గురువుకి, గురువు అందుకుని ద్విపాత్తును పరిశీలనగా చూసి, కుర్చీలో కూచుని కళ్ళు మూసి యేదో గుర్తు వచ్చినట్లు నవ్వుతూ కళ్ళు తెరిచాడు.

అజ్ఞానం, అజ్ఞానం అన్నాడు.

ఇందులో అజ్ఞానమేమున్నది గురూ! మాట సాయమడిగాను, పిల్లల్ని గొప్పవాళ్ళని చేసుకోవద్దా! అన్నాడా మధ్య వయస్కుడు.

ఇంగ్లీష్ బుక్ ఒకటి వున్నది, దాని పేరు గుడ్ థాట్స్, అందులోవన్నీ పసిడి తునకలే, ఒకటి 'ఇఫ్ యూ గ్రాస్ప్, యూ ఆర్ పూర్, ఇఫ్ యూ గివ్, యూ ఆర్ రిచ్ అని రెండే పంక్తులున్నాయి, నేను యోగదృష్టితో చూస్తే మీరెన్నడూ డబ్బు చేయి జారనిచ్చినట్టు కనబడలేదు.

ధరావతన్నా కట్టాలి, చేయన్నా తడపాలి అని మీరే అన్నారు, అవి రెండూ చేయకండా గూడా పెద్ద జాబ్ వస్తుందనుకోటం అజ్ఞానం, బహుశా మీ బావమరిది నేను చెప్పిన రెండు పంక్తులూ సరిగా అర్థం చేసుకుని ఆచరించి వుండాలి, లేదా అది సహజగుణమై వుండాలి, మీరు రెండుసార్లు పెద్ద యెత్తున ఆయన్ని నష్టపెట్టారు, ఆయన ఆదాయం పడిపోయింది, అయినా మీ మీద పగబట్టలేదు, మీరు సలహాకోసం వెళ్తే మర్యాదగా రెండుసార్లు సలహా యిచ్చాడు, కాని జిగురులాగా పట్టుకునేప్పటికి మీ అజ్ఞానం తెలిసిపోయింది మీ బావమరిదికి, కటువుగా, మొరటుగా మొహం మీద అనలేక మౌనంగా వుండిపోయాడాయన, నిష్ఠురవాదులన్ క్షమాధృతి నిరసించుచున్ బరగుధీరులు పుణ్యులుగారె అన్నాడు గొప్పకవి, కాసులు గలవాడె కానీ, రాజు కొడుకైనగానీ మిక్కిలి రొక్కము లియ్యక చిక్కదురా వారకాంత అన్నాడు శతకకారుడు, పరపతికి ఆ పోలికలున్నాయని గ్రహించలేక పోవటం అజ్ఞాన

మన్న మాటే, యేమి చేశారో మీ అంతరాత్మనడగండి చెపతుంది, నేను చెప్పి మిమ్మల్ని మరింత బాధించలేను, అంతరాత్మతో మాట్లాడటం సాధనచేయండి, అజ్ఞానం వదిలించుకోండి, చాలా అజ్ఞానం పేరుకుంటే దాన్ని అత్యాశ అనే మరో పేరుతో గూడా పిలవచ్చు అని లేచాడు సుందరరామయ్య.

ఆయన కళ్ళవంకే చూస్తే వెళ్ళచ్చు అన్నట్టున్నదా చూపు.

ద్విపాత్తు విధిలేనట్టు లేచాడు.

— (•) —

కథా నిలయం
శ్రీకాకుళం